మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 189
పేజీలు : 3

గురువారం 05.02.2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## మున్సిపల్ గేటుకు తాళం

### -వేసిన జెసిబి యజమాని



**టి మీడియా, ఫిబ్రవరి 4 , సుల్తానాబాద్:** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయం ఎదుట గల గేటుకు బిల్లులు చెల్లించడం లేదని జెసిబి యజమాని బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా గల గేటుకు తాళం వేశారు. ఈ సందర్భంగా జెసిబి యజమాని రామ్మూర్తి మాట్లాడుతూ గత కొంతకాలం క్రితం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో రోడ్డు వెడల్పులో భాగంగా జెసిబితో చేపట్టిన పనులకు సంబంధించిన డబ్బులను అధికారులు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.పలుమార్లు పనులు చేసిన డబ్బుల విషయం అధికారులు అడిగిన రేపు మాపు అంటూ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. జెసిబి కిస్తీలు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. డబ్బుల కోసం ఫైనాన్స్ వాళ్ళు ఇంటి మీదికి వచ్చి గొడవ చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయమై సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ రమేష్ ను మీడియా వివరణ కోరగా మున్సిపల్ ఎన్నికల తర్వాత డబ్బులు చెల్లిస్తామని చెప్పడం జరిగిందన్నారు. చెప్పిన వినకుండా గేటుకు తాళం వేయడంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు కమిషనర్ రమేష్ తెలిపారు.







# అన్నం తినేటోడు

## మొగుడు పెండ్లం మాటలు వింటాడా

### ప్రజా విజయోత్సవ సభలో సీఎం రేవంత్‌రెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాప

**టి మీడియా,ఫీబ్రవరి 4,మిర్యాలగూడ :** గత ప్రభుత్వంలో భార్యాభర్తలు ఫోన్‌లో మాట్లాడుకుంటే ట్యాప్ చేసి విన్నారని, అలా చేయడం దుర్మార్గమని, చివరికి జడ్జిలు, ప్రతిపక్ష నేతలు, సినీతారలను కూడా వదల్లేదని సీఎం రేవంత్ రెడ్డి ఆక్షేపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్?కు సిట్ నోటీసులిస్తే జాతిపితకు నోటీసు ఇస్తారా? అని ఎదురు దాడికి దిగుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్? మీ జాతికి పిత కావచ్చన్న ఆయన మీ జాతితో ప్రజలకు ఏం పని? అని విమర్శించారు. హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్?రావు, కృష్ణారావు వంటి నేతలు మీ జాతి కావచ్చని నిప్పులు చెరిగారు. ఘోర నేరాలు చేస్తే పోలీసులు ముసుగు తొడిగి పట్టుకుని వస్తారని, హరీశ్‌రావు, కేటీఆర్‌లను అలాగే పట్టుకుని రావాల్సిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగిందన్న రేవంత్? రెడ్డి 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురే లేదని, ఎవరూ తమ విజయాన్ని అడ్డుకోలేరని చెప్పారు. అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో తీర్పు ఇవ్వాలని ప్రజలను కోరారు. రేషన్ కార్డుల కోసం గతంలో పదేళ్లపాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండేదన్న ఆయన రాష్ట్రంలో 3.17 కోట్ల మందికి 6 కిలోల సన్నబియ్యం ఇస్తున్నామన్నారు. సన్న బియ్యం వచ్చిన వారు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయండని పిలుపునిచ్చారు. వరి ఉత్పత్తిలో మిర్యాలగూడ ఆసియాలోనే ముందు వరుసలో ఉందన్నారు.

### అందరికీ సంక్షేమ పథకాలు

రైతుభరోసా కింద రూ.6 వేల చొప్పున రూ.9 వేల కోట్లు ఇచ్చా రేవంత్ మున్సిపల్ ఎన్నికలు ముగిశాక ఈ దఫా నిధులు జమచేస్తామని వెల్లడించారు. దేశంలో అత్యధికంగా రైతుల కోసం రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేశామని, సంక్షేమ పథకాల అమలులో ఎక్కడా వివక్ష చూపలేదన్నారు. బీఆర్ఎస్ శ్రేణులకూ ఆర్టీసీ బస్సులో ప్రయాణం, సన్నబియ్యం ఇస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్న ఆయన నియోజకవర్గానికి 4.5 లక్షల ఇళ్లను పేదలకు అందిస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్‌లో పెట్టబోయే కొత్త బడ్జెట్‌లో లక్షలాది ఇళ్లు పేదలకు ఇస్తామన్నారు.పేదల ఆత్మగౌరవం పెంచే బాధ్యత తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నల్గొండ జిల్లాపై కోపంతో ఎస్ఎల్‌బీసీని ప్రాజెక్టును పక్కనపెట్టారని, ఇక్కడి ప్రజలు విషపు నీళ్లు తాగడానికి బీఆర్ఎస్ కారణం కాదా అని ప్రశ్నించారు. రెండేళ్లలో పూర్తిచేసే లక్ష్యంతో ఎస్ఎల్‌బీసీ పనులు చేపట్టామని ఈ క్రమంలో జరిగిన ప్రమాదంలో 8 మంది చనిపోయారని గుర్తుచేశారు. ఎస్ఎల్‌బీసీ ఆగిపోతే మామ, అల్లుళ్లు దావతు చేసుకున్నారన్నా ఆయన నల్గొండపై విషం చిమ్ముతున్న బీఆర్ఎస్‌కు ఓట్లు అడిగే హక్కు ఉందా? అని విమర్శలు గుప్పించారు. ఆడబిడ్డలకు రూ.27 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని రేవంత్ రెడ్డి తెలిపారు.

### అన్నీ మీ కుటుంబమే తీసుకుంది

మీకు నోటీసులు ఇస్తే అందరికీ ఇచ్చినట్లయితే ఎర్రవల్లి, జన్వాడ ఫాంహౌస్‌లు మా ప్రజలకు ఇస్తారా? అని రేవంత్ ప్రశ్నించారు. మొయినాబాద్‌లోని హరీశ్‌రావు ఫాంహౌస్‌లో అందరినీ రానిస్తారా?, రూ.వేల కోట్లు కొల్లగొట్టిన దాంట్లో నిరుద్యోగులకు ఏమైనా ఇస్తారా? అని పెదవి విరిచారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాజ్యసభలు, మంత్రి పదవులు అన్నీ మీ కుటుంబమే తీసుకుందని బీఆర్?ఎస్?ను నిలదీశారు. తెలంగాణ సమాజానికి ఏమైనా ఇచ్చారా?, చివరికి తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసుకున్న శ్రీకాంతాచారి తల్లికి కూడా ఏమీ ఇవ్వలేదని మండిపడ్డారు.

### సీఎంకాంగ్రెస్ కార్యకర్తలు ధైర్యంగా ఉండండి

తెలంగాణ కోసం సర్వం త్యాగం చేసిన జయశంకర్ జాతిపిత అవుతారని, రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ తెలంగాణ తల్లి అవుతారని సీఎం అన్నారు. దోపిడీలు, దుర్మార్గాలు చేసిన వారు తెలంగాణ జాతిపిత ఎలా అవుతారు? అని ప్రశ్నించారు. చేసిన తప్పులకు తలవంచుకుని ముక్కు నేలకు రాయాల్సింది పోయి తెలంగాణ సమాజాన్ని క్షమాపణ కోరకుండా సిగ్గులేని వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2018లో జానారెడ్డి కుమారుడికి కాకుండా భాస్కర్‌రావుకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తే మిర్యాలగూడ ప్రజల ఆత్మగౌరవాన్ని ఎర్రవల్లి ఫాంహౌస్‌లో తాకట్టు పెట్టారని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులు నామినేషన్లు వాపసు తీసుకోవాలని భాస్కర్‌రావు బెదిరిస్తున్నారన్న సీఎం కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరికీ భయపడాల్సిన పనిలేదని చెప్పారు.భాస్కర్?రావును నమ్మి ఎమ్మెల్యేను చేస్తే నాగార్జునసాగర్ ఉపఎన్నికలో జానారెడ్డి ఓటమికి పనిచేశారని రేవంత్ విమర్శించారు. రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలు కాంగ్రెస్ గెలిచి తీరాలని నాయకులకు సూచించారు. రూ.వేల కోట్లు తీసుకువచ్చి మున్సిపాలిటీలు అభివృద్ధి చేస్తామని, ఎన్నికల తర్వాత సాగర్, నందికొండలోని ఇళ్ల పట్టాల సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## ఎర్ర బంగారానికి రికార్డు స్థాయిలో ధర..

### వరంగల్ లో క్వింటారూ.37 వేలు




**టి మీడియా, ఫిబ్రవరి 4 , వరంగల్:** మార్కెట్లో ఎండు మిర్చికి ఫుల్ గిరాకీ వస్తోంది. డిమాండ్ ఎక్కువగా ఉండటంతో రోజు రోజుకూ చిల్లీ రేట్లు పెరు గుతోంది. తాజాగా వరంగల్ జిల్లా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్లో వండర్ హాట్ మిర్చి రికార్డ్ ధర పలికింది.జయశంకర్ జిల్లా పాలిమెల మండలం ఐలపల్లి గ్రామానికి చెందిన వినోద్ బుధవారం (ఫిబ్రవరి 04) ఉదయం 3 క్వింటాళ్ల వండర్ హాట్ మిర్చిని వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కు తీసుకువచ్చారు. క్వింటాల్ 37 వేల 100 రూపాయలుగా నమోదు అయ్యింది. మొత్తం రెండు ఎకరాల్లో 25 క్వింటాళ్ల వరకు పండుతుందని రైతు వినోద్ తెలిపారు. ఇందుకుగాను సుమారు లక్షా యాభై వేలు ఖర్చు అవుతుందన్నారు.ఇదిలా ఉంటే ఈ సంవత్సరం అకాల వర్షంతో మిర్చి పంట దెబ్బ తిందని, ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ అధికారులు తెలిపారు. ఎర్ర బంగారానికి ఇంత ధర పలకడం గత నాలుగేండ్లలో మొట్టమొదటిసారి అని పేర్కొన్నారు.

## గ్రేటర్ చుట్టు పట్టు కోసం పోరు

### - అసెంబ్లీ ఎన్నికలను తలపించే విధంగా ప్రచారం

**టి మీడియా, ఫిబ్రవరి 4 , హైదరాబాద్ బ్యూరో :** హైదరాబాద్ నగర శివారు మున్సిపల్? ఎన్నికల్లో పాగా వేసేందుకు ప్రధాన రాజకీయ పార్టీలు వ్యూహప్రతివ్యూహాలు పన్నుతున్నాయి. ఈ కార్పొరేషన్లలో విజయావకాశాలు జీహెచ్?ఎంసీపై పరోక్ష ప్రభావం ఉంటుందని అంచనా వేస్తున్నాయి. ఫిబ్రవరి 11న మున్సిపల్? ఎన్నికల పోలింగ్? జరుగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శివారులో ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఆయా పార్టీల ఇన్?ఛార్జులు, ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షులపై నగరాల్లో గెలుపు బాధ్యతల భారం మోపారు. ముఖ్యంగా శివారు పట్టణాల్లో బీఆర్?ఎస్?, కాంగ్రెస్?, బీజేపీల మధ్య పోటీ రసవత్తరంగా సాగనుంది. సాధారణ ఎన్నికలను తలపించే విధంగా అభ్యర్థులు ప్రచారం ప్రారంభించారు. మూడు జిల్లాల పరిధిలో మొత్తం 11 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరుగుతున్నాయి.

### ఎమ్మెల్యేలదే బాధ్యత

కాంగ్రెస్? పార్టీ ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలకు, ఇంఛార్జి మంత్రికి బాధ్యతలు అప్పగించింది. రంగారెడ్డి జిల్లా ఇంఛార్జి మంత్రి శ్రీధర్?బాబు మున్సిపాలిటీల బాధ్యత తీసుకున్నారు. మరోవైపు శివారు ప్రాంతాల్లో జెండా ఎగురవేసి కాంగ్రెస్?కు చెక్? పెట్టాలని బీఆర్?ఎస్? సైతం గట్టి ప్రయత్నాలు చేస్తోంది. బీజేపీ పట్టు నిలుపుకొనేందుకు పలు ప్రాంతాల్లో ఢీకొడుతోంది ఆమన్?గల్?లో కాంగ్రెస్?, బీఆర్?ఎస్, బీజేపీ మధ్య ముక్కోణపు పోటీ ఉంది. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి (కాంగ్రెస్?), మాజీ ఎమ్మెల్యే జైపాల్?యాదవ్? (బీఆర్?ఎస్?), బీజేపీ సీనియర్? నేత ఆచారికి ఈ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా మారాయి. అలాగే జనరల్? కేటగిరి కావడంతో పలువురు పీఠంపై కన్నేశారుచేవెళ్ల, శంకర్?పల్లి మున్సిపాలిటీలు జనరల్? కేటగిరి కింద ఉన్నాయి. మొయినాబాద్? ఎస్సీ జనరల్?కు రిజర్వు అయింది. బీఆర్?ఎస్? తరఫున ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బాధ్యతలు తీసుకున్నారు. కాంగ్రెస్? తరఫున మంత్రి శ్రీధర్?బాబు, బీజేపీ నుంచి ఎంపీ కొండా విశ్వేశ్వర్?రెడ్డి వ్యూహాలు రూపొందిస్తున్నారు. గతంలో ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్?, బీఆర్?ఎస్? చెరోసారి గెలుపొందాయి. ఎమ్మెల్యే మల్?రెడ్డి రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్?రెడ్డి తమ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం వారు శాయశక్తులా కృషి చేస్తున్నారు.షాద్?నగర్? మున్సిపాలిటీని బీసీలకు కేటాయించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్?, మంత్రి శ్రీధర్?బాబు పర్యవేక్షిస్తున్నారు. బీఆర్?ఎస్? తరఫున మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్? పర్యవేక్షిస్తున్నారు.పటాన్?చెరు నియోజకవర్గం ఇస్నాపూర్? జనరల్? మహిళకు, ఇంద్రేశం ఎస్సీ మహిళకు రిజర్వు అయింది. ఎమ్మెల్యే మహిపాల్?రెడ్డి బహిరంగంగా రాకున్నా సోదరుడు బీఆర్?ఎస్? తరఫున తిరుగుతున్నారు. కాంగ్రెస్? తరఫున కాటా శ్రీనివాస్?గౌడ్? బాధ్యతలు తీసుకున్నారు.మేడ్చల్? నియోజకవర్గం అలియాబాద్? జనరల్? మహిళకు, మూడు చింతలపల్లి ఎస్సీ మహిళకు, ఎల్లంపేట్? ఎస్టీ మహిళకు కేటాయించారు. కాంగ్రెస్? తరఫున జిల్లా అధ్యక్షుడు వజ్రేష్?యాదవ్?, బీఆర్?ఎస్? తరఫున ఎమ్మెల్యే మల్లారెడ్డి వ్యూహాలు రూపొందిస్తున్నారు.కాంగ్రెస్ : ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్? అన్ని కార్పొరేషన్లు, అత్యధిక పురపాలక సంఘాలను దక్కించుకోవడానికి పలు ప్రయత్నాలు చేస్తోంది. లోక్?సభ నియోజకవర్గాల వారీగా మంత్రులకు ఇన్?ఛార్జి బాధ్యతలు అప్పగించింది. ఎన్నికల నోటిఫికేషన్? రాకముందు నుంచే మంత్రులతో పాటు పీసీసీ అధ్యక్షుడు మహేశ్?కుమార్?గౌడ్? నగరపాలక, పురపాలక సంస్థల్లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొని ప్రచారానికి శ్రీకారం చుట్టారు. మంత్రులకు ఇప్పటికే దిశానిర్దేశం చేసిన ముఖ్యమంత్రి ఇన్?ఛార్జి మంత్రుల పనితీరుకు ఈ ఎన్నికలు నిదర్శనంగా ఉంటాయని తెలిపింది. అంతేకాకుండా తమ నియోజకవర్గాల్లోని నగరపాలక, పురపాలక సంఘాలతో పాటు ఇన్?ఛార్జులుగా ఉన్న చోట గెలిపించుకోవడానికి పెద్ద ఎత్తున ప్రచారానికి ఏర్పాట్లు చేసుకొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి ఎన్నికల జరిగే నగరపాలక, పురపాలక సంస్థల్లో కాకుండా సమీపంలోని గ్రామీణ ప్రాంతాల్లో 5 రోజులపాటు రోజుకో సభలో పాల్గొనే అవకాశం ఉంది.

### బీఆర్?ఎస్? ప్రచారం

రెండేళ్లలో కాంగ్రెస్ అన్ని రంగాల్లో విఫలమైందని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రానికి ఏమీ చేయలేదని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్?ఎస్? వ్యూహరచన చేసింది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఏమీ నెరవేర్చలేదని బాకీ కార్డు పేరుతో ఇంటింటికి ప్రచారం చేయాలని నిర్ణయించింది. నగరపాలక, పురపాలక సంఘాల వారీగా నియమించిన ఇన్‌ఛార్జులు, జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు ప్రచారంలో ముమ్మరంగా పాల్గొననున్నారు. కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, శాసనసభలో పార్టీ ఉప నాయకుడు హరీశ్‌రావు వ్యూహ రచనతో పాటు ఎన్నికల బాధ్యులుగా ఉన్న వారికి దిశా నిర్దేశం చేయడం ద్వారా ఎక్కువ స్థానాలు ద క్కి ం చ ు కో వా ల నే ప్రయత్నాల్లో పార్టీ ఉంది.

## ఉగాది పండుగ రోజు గద్దర్ అవార్డుల పంపిణీ

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**టి మీడియా, ఫిబ్రవరి 4 , హైదరాబాద్ బ్యూరో :** తెలుగు సినీ పరిశ్రమకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుంది, దేశవ్యాప్తంగా ఫిలిం ఇండస్ట్రీకి హైదరాబాదును కేంద్రంగా చేయాలన్న ఆలోచనతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం సెక్రటేరియట్‌లో గద్దర్ సినిమా అవార్డుల జ్యూరీ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బాంబే, కలకత్తా, చెన్నై వంటి పట్టణాల్లో సినీ ఇండస్ట్రీ పెరగడానికి అంతగా అవకాశాలు లేవు, కానీ దేశంలో ఉన్న అన్ని భాషల ఇండస్ట్రీలను హైదరాబాద్‌లో విస్తరించడానికి సానుకూల అంశాలు అనేకం ఉన్నాయని తెలిపారు. సకల భాషల సినీ ఇండస్ట్రీ, హైదరాబాద్‌కు తరలి వస్తే రాష్ట్ర యువతకు, టెక్నీషియన్లు, రైటర్లు, డైరెక్టర్లకు ఉపాధి లభిస్తుంది. సినీ ప్రపంచ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన బ్లూ ప్రింట్ ప్రభుత్వం తయారు చేస్తుందని చెప్పారు. గత ప్రభుత్వం దశాబ్ద కాలం పాటు సినిమా రంగానికి సంబంధించిన అవార్డుల విషయంలో నిర్లక్ష్యం వహించి వదిలేస్తే, సమాజంలో అత్యంత ప్రభావం చూపే సామాజిక పరివర్తన తీసుకొచ్చే సినీ రంగాన్ని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అవార్డులు ఇచ్చి తిరిగి ప్రోత్సహించడం ప్రారంభించిందని వివరించారు.సమాజం కోసం కళల ద్వారా తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానుభావుడు గద్దర్ అని డిప్యూటీ సీఎం కొనియాడారు. తెలంగాణ అంటే కళలు, విప్లవం, ప్రశ్నించడం, సున్నిత మనసుతో, ప్రేమానురాగాలతో కూడినదని, తెలంగాణ కళలు, సంస్కృతిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి గద్దర్ అని పేర్కొన్నారు. అందుకే వారి పేరు మీద గత సంవత్సరం నుంచి సినిమా అవార్డులు ఇవ్వడం ప్రారంభించి, సినీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రతిభ,



పారదర్శకతలే ప్రమాణంగా సినిమా అవార్డుల ఎంపిక ఉంటుందని, గత సంవత్సరం జ్యూరీ సభ్యులు అవార్డుల ఎంపికను గొప్పగా నిర్వహించి, అభినందనలు పొందిన విషయాన్ని డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా గుర్తు చేశారు. సినీ రంగ ప్రముఖులకు ఉన్న అనుభవాన్ని, నిబద్ధతను, సినిమా రంగం పట్ల వారికున్న అభిమానాన్ని దృష్టిలో పెట్టుకొని ఎఫ్ డి సి ద్వారా అందరితో సంప్రదింపులు జరిపి జ్యూరీ సభ్యులను ఎంపిక చేశారని, ప్రభుత్వ నుంచి కావలసిన సహకారాన్ని పూర్తిస్థాయిలో అందజేస్తామని తెలిపారు. ప్రతి పని సమాజానికి ఉపయోగపడాలి, ప్రజలకు జవాబు దారిగా ఉండాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. గద్దర్ అవార్డుకు ఎంపిక చేసే సినిమాలో కమర్షియల్ అంశంతో పాటు సామాజిక సందేశం తప్పనిసరిగా ఉండేలా జాగ్రత్త తీసుకుంటే రాబోయే రోజుల్లో సమాజంలో మంచి సినిమాలను ప్రోత్సహించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈనెల 6 నుంచి గద్దర్ సినిమా అవార్డుల స్క్రీనింగ్ కార్యక్రమం ప్రారంభమవుతుందని, 19న ఉగాది పండుగ రోజు గద్దర్ అవార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో జ్యూరీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలో గ్రామ అభివృద్ధికి దిశానిర్దేశం

**-ముమ్మరంగా సాగిన చర్చలు..**



**టి మీడియా,ఫిబ్రవరి 4,ఎండపల్లి:** మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన గ్రామసభ విజయవంతమైంది. మండలం అభివృద్ధిపథంలో దూసుకుపోవడమే లక్ష్యంగా సర్పంచ్ మారం సునీత,ఉప సర్పంచ్ కళ్యాణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామస్తులు, పాల్గొని గ్రామాభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించారు.గ్రామ పంచాయతీపరిధిలో మౌలికవసతుల కల్పనతోపాటువిద్య, వైద్యరంగాల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై సర్పంచ్లు కీలకసూచనలుచేశారు.మాట్లాడి, వారిసమస్యలను తెలుసుకోవడమే కాకుండా గ్రామాభివృద్ధికి వారు ఇచ్చేసలహాలనుస్వీకరించారు. ప్రభుత్వపథకాలు అర్హులైనప్రతిఒక్కరికీ అందేలా అధికారులు చిత్తశుద్ధితో కృషిచేయాలనిఆమెకోరారు. శాఖలవారీగాసమీక్షసమావేశంలో విద్య,వైద్యం, విద్యుత్వంటి కీలక అంశాలపైచర్చించారు: ఎంఈఓహరికృష్ణ,ప్రైమరీపాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్రరెడ్డివిద్యార్థులకు అవసరమైన కనీససౌకర్యాలుకల్పించాలని, ప్రభుత్వపాఠశాలలోనెవిద్యార్థులను చదివించాలనిఅన్నారు. ప్రాథమికఆరోగ్యకేంద్రండాక్టర్ మౌనిక గ్రామంలోని ఆరోగ్యపరిస్థితులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపైప్రజలకు అవగాహనకల్పించారు.విద్యుత్ లైన్ మెన్ రమేష్,విద్యుత్, సరఫరాస్థితిగతులనువివరించారు.గ్రామ సభలో భాగంగాపలుకులసంఘాలప్రతినిధులు, పెద్దమనుషులుతమసమస్యలనుఅధికారుల దృష్టికితీసుకెళ్లారు.అనంతరం,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్నిఎండపల్లిచౌరస్తావద్దనిర్మించాలని కోరుతూ సర్పంచ్సునీతకుఆయాకుల సంఘాలుయువతవినతిపత్రంఅందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్లు,కార్యదర్శిప్రభాకర్,మాజీ సర్పంచ్జలందర్రెడ్డి,మైలారంసతీష్, నాయకులుమొహ్మద్అభి,ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఏఎన్ఎం,జీఎన్ఎంలుఆశాకార్యకర్తలు,విద్యుత్ సిబ్బంది వివిధ శాఖల అధికారులు స్థానిక జర్నలిస్టులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష..ఉద్యోగులకు శిక్ష

**సీఎం ఇచ్చిన హామీ నెరవేర్చాలి**




**టి మీడియా, ఫిబ్రవరి 4, కొడిమ్యాల :**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం మొదలు ప్రభుత్వాలు, సంవత్సరాలు మారుతున్నా సమగ్ర శిక్ష ఉద్యోగుల జీవితాలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారయ్యాయి. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జిల్లా, మండలస్థాయి విద్యాశాఖ కార్యాలయాల్లో, పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న సుమారు 20 వేల మంది సమగ్ర శిక్ష (ఎస్ఎస్ఎ) తాత్కాలిక ఉద్యోగులకు 13 ఏండ్ల ఉద్యోగ కాలం గడిచినా..చేస్తున్న ఉద్యోగంలో ఎదుగూ బొదుగూ లేదు. సమస్యల పరిష్కారం కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లా కేంద్రాల్లో 24 రోజులు నిరవధిక సమ్మె చేయడం జరిగింది. బిఆర్ఎస్ ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకపోగా అప్పటి కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి వీరి సమ్మె శిబిరాన్ని సందర్శించి టీ త్రాగినంత సమయంలో మీ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఏనాడు సమస్యను పట్టించుకున్న నాథుడు లేదు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని పరిష్కరించక పోవడంతో రాష్ట్రవ్యాప్తంగా మళ్లీ 28 రోజుల నిరవధిక సమ్మెను చేయడం జరిగింది. అయినప్పటికీ నేటికీ వీరి సమస్య పరిష్కారం కాలేదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ చిరుద్యోగులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాచాలని వేడుకుంటున్నారు.

## అవార్డులకు లిటిల్ స్కాలర్స్ విద్యార్థుల ఎంపిక




**టీ మీడియా ,ఫిబ్రవరి 4, పెబ్బేరు :**పెబ్బేరు పట్టణంలోని లిటిల్ స్కాలర్స్ గ్రామర్ స్కూల్ విద్యార్థులు సివి రామన్ యంగ్ జీనియస్ అవార్డులకు ఎంపిక కావడం జరిగింది .పాఠశాల ప్రిన్సిపల్ మీనిగ ప్రభావతి వెంకటయ్య , సివి రామన్ యంగ్ జీనియస్ అవార్డు లో ప్రత్యేకంగా ఇచ్చే టీటీటీడీ గురుబ్రహ్మ అవార్డు కు ఎంపిక అయ్యారు. విద్యార్థులలో పి శశికృష్ణ 2వ తరగతి, ఎం పవన్ కుమార్ యాదవ్ 9వ తరగతి ,బి నిఖిల్ 7వ తరగతి, రాష్ట్రస్థాయిలో, 3వ ర్యాంక్ జిల్లాస్థాయిలో, ఒకటవ రెండవ ర్యాంకులు సాధించడం జరిగిశీది. కావున హైదరాబాదులోని రవీంద్రభారతిలోగంటా శ్రీనివాసరావు ఎంఎల్ఏ, హీరో శ్రీకాంత్ , శివాజీరాజా ,సూచీర్ ఇండియా అధ్యక్షులు, లయన్ కిరణ్, ప్రిన్సిపాల్ ను సన్మానించి షీల్డ్ లను అందించడం జరిగినది. అదేవిధంగా లిటిల్ స్కాలర్స్ గ్రామర్ స్కూల్ రాష్ట్రస్థాయిలో ఉత్తమ పాఠశాలలో ఒకటిగా నిలిచినందుకు మెమెంటో లను ఇవ్వడం జరిగిందని ప్రధానోపాధ్యాయురాలు మీనిగ ప్రభావతి వెంకటయ్య తెలిపారు. దీనిపై పాఠశాల ఉపాధ్యాయ బృందం పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేయడం జరిగినది.

## కాంగ్రెస్ లో చేరిన మున్సిపల్ మాజీ చైర్ పర్సన్



**టి మీడియా, ఫిబ్రవరి 4 ,మంచిర్యాల:** జిల్లా చెన్నూరులో బీఆర్ఎస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన సీనియర్ లీడర్, చెన్నూరు మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ అర్చన గిల్డా భర్త రామ్ లాల్ గిల్డా మంత్రి వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ గూటికి చేరారు.ఫిబ్రవరి 3న రాత్రి హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రామ్ లాల్ గిల్డా బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పడంతో ఆ పార్టీ నాయకులు షాక్ కు గురయ్యారు. ఈ సందర్భంగా రామ్ లాల్ గిల్డా మాట్లాడుతూ.. చెన్నూరులో మంత్రి వివేక్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితుడినై కాంగ్రెస్ లో చేరినట్టు చెప్పారు.

## బీమా ప్రాజెక్టు భూ సేకరణను సకాలంలో పూర్తి

**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**టి మీడియా, ఫిబ్రవరి 4 , నాగర్ కర్నూల్:** నాగర్ కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్, పెంట్లవెల్లి మండలాల పరిధిలో నిర్మాణంలో ఉన్న రాజీవ్ బీమా ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణను సకాలంలో పూర్తి చేసి, ప్రాజెక్టు పనులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. బుధవారం ఢిల్లీలోని కేబినెట్ సెక్రటేరియట్ నుండి భారత ప్రభుత్వ కార్యదర్శి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి వివిధ జిల్లాల కలెక్టర్లతో పీఎంజి పరిధిలోని అభివృద్ధి ప్రాజెక్టుల పురోగతి, భూ సేకరణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ తోపాటు అదనపు కలెక్టర్ అమరేందర్ పాల్గొన్నారు. రాజీవ్ బీమా ప్రాజెక్టుకు మొత్తం 59.04 హెక్టార్ల భూమి అవసరం కాగా, ఇప్పటివరకు 50.39 హెక్టార్ల భూ సేకరణ పూర్తయ్యిందని తెలిపారు. మిగిలిన 8.04 హెక్టార్ల భూ సేకరణను తక్షణమే పూర్తి చేసి, ప్రాజెక్టు నిర్మాణ పనులకు అందజేస్తామని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి బి.సచిన్, డిప్యూటీ కలెక్టర్ భూ సేకరణ అరుణ రెడ్డి, కలెక్టరేట్ భూ సేకరణ విభాగపు సూపరింటెండెంట్ సి. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ కప్‌కు ఓపెనర్లు ఫిక్స్..

**-వార్మప్ మ్యాచ్‌లో కన్ఫర్మ్ చేసిన సూర్యక్రికెట్**



**టి మీడియా, ఫిబ్రవరి 4 , ఢిల్లీ బ్యూరో** టీ20 వరల్డ్ కప్ లో ఇండియా ఓపెనర్లు ఎవరనే దానిపై సస్పెన్స్ ముగిసినట్టుగానే కనిపిస్తుంది. సౌతాఫ్రికాతో జరుగుతున్న వార్మప్ మ్యాచ్ లో ఓపెనర్లుగా ఇషాన్ కిషాన్ తో పాటు అభిషేక్ శర్మ బరిలోకి దిగాడు. బుధవారం (ఫిబ్రవరి 4) ముంబై వేదికగా డీవై పాటిల్ స్టేడియంలో ఈ ప్రాక్టీస్ మ్యాచ్ లో టీమిండియా టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. టాస్ తర్వాత సూర్య మాట్లాడుతూ అభిషేక్, కిషాన్ ఓపెనర్లుగా మేము పరీక్షించానుకుంటున్నాం అని చెప్పాడు. దీంతో వరల్డ్ కప్ తొలి మ్యాచ్ లో అభిషేక్ తో కిషాన్ ఓపెనింగ్ చేయడం దాదాపుగా ఖాయమైంది.న్యూజిలాండ్ తో జరిగిన 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ లో వికెట్ కీపర్ బ్యాటర్ సంజు శాంసన్ ఓపెనర్ గా వచ్చి ఘోరంగా విఫలమయ్యాడు. ఒక్క మ్యాచ్ లో కూడా బ్యాట్ ఝులిపించలేకపోయాడు. ఆడిన 5 మ్యాచ్ ల్లో కేవలం 46 పరుగులే చేసి ఓపెనింగ్ స్పాట్ ప్రమాదంలో పెట్టుకున్నాడు. మరోవైపు కిషాన్ రెండేళ్ల తర్వాత భారత జట్టులో స్థానం సంపాదించి తన పునరాగమనాన్ని అద్భుతంగా చాటుకున్నాడు. తొలి టీ20లో 8 పరుగులే చేసి విఫలమైనా రెండో టీ20 లో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 32 బాల్స్‌లోనే 11 ఫోర్లు, 4 సిక్స్‌లతో 76 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు.ఆ తర్వాత ఆదివారం (జనవరి 25) జరిగిన మూడో టీ20లోనూ 12 బంతుల్లోనే 28 పరుగులు చేయి జట్టుకు మెరుపు ఆరంభం ఇచ్చాడు. శనివారం (జనవరి 31) తిరువనంతపురం వేదికగా గ్రీన్‌ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన చివరిదైన ఐదో టీ20 మ్యాచ్ లో 42 బంతుల్లోనే సెంచరీ మార్క్ అందుకున్నాడు. కిషాన్ ఇన్నింగ్స్ లో 6 ఫోర్లతో పాటు 10 సిక్సర్లున్నాయి. ప్రస్తుతం సౌతాఫ్రికాతో జరుగుతున్న ప్రాక్టీస్ మ్యాచ్ లోనూ కిషాన్ దంచి కొట్టాడుతున్నాడు. 20 బంతుల్లోనే 2 ఫోర్లు, 7 సిక్సర్లతో 53 పరుగులు చేసి రిటైర్డ్ ఔటయ్యాడు. వార్మప్ మ్యాచ్ లోనూ అదరగొట్టిన కిషాన్ వరల్డ్ కప్ లో అభిషేక్ శర్మతో కలిసి ఇన్నింగ్స్ ఆరంభించడం కన్ఫర్మ్ అయింది.

# సీఎం చంద్రబాబుతో పవన్ కల్యాణ్ భేటీ

**- పలు కీలక అంశాలపై చర్చ**

**టి మీడియా, ఫిబ్రవరి 4 , అమరావతి బ్యూరో :** ముఖ్యమంత్రి చంద్రబాబును ఉండవల్లిలోని ఆయన నివాసంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా కలిశారు. సీఎం – డిప్యూటీ సీఎంల ఏకాంత భేటీ రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దాదాపు రెండున్నర గంటల పాటు ఏకాంతంగా సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు.రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న తాజా రాజకీయ పరిణామాలపై వీరి మధ్య ప్రధానంగా చర్చ జరిగినట్లు సమాచారం. కుల రాజకీయాలను రెచ్చకొడుతూ వైఎస్సార్సీపీ చేసే కుట్రలను కలసికట్టుగా ఎదుర్కొనే వ్యూహంపై ఇద్దరు అధినేతల భేటీలో చర్చించారు. పార్టీ ట్రాప్?లో పడకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని నేతలిద్దరూ నిర్ణయానికి వచ్చారు. దీని కోసం అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు.తెలుగుదేశం, జనసేన, బీజేపీ శ్రేణులు వైఎస్సార్సీపీ కుట్రల ఉచ్చులో పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పైనా నేతల సమాలోచనలు జరిపారు. కింది స్థాయిలో తెలుగుదేశం–జనసేన క్యాడర్ మధ్య చిచ్చుపెట్టేలా వైఎస్సార్సీపీ చేస్తున్న కుట్రలకు ధీటుగా చెక్ పెట్టే దిశగా పలు నిర్ణయాలు తీసుకున్నట్లు



తెలుస్తోంది. త్వరలో ఖాళీ కానున్న 4 రాజ్యసభ స్థానాలపైనా ఇరు పార్టీల అధినేతలు ప్రాథమికంగా చర్చించినట్లు సమాచారం. పెండింగ్ నామినేటెడ్ పదవుల భర్తీ పైనా ఇరువురు అధినేతలు ఓ అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

**వైఎస్సార్సీపీ నేతల ట్రాప్‌లో పడొద్దు**

మరోవైపు వైఎస్సార్సీపీ కుట్ర రాజకీయాల విషయంలో ఇప్పటికే టీడీపీ శ్రేణులను సీఎం చంద్రబాబు అప్రమత్తం చేశారు. వైఎస్సార్సీపీ నేతల ట్రాప్‌లో పడొద్దని నేతలను హెచ్చరించారు. అలాగే ఫిబ్రవరి 2న జరిగిన జనసేన కార్యవర్గ సమావేశంలో వైఎస్సార్సీపీ రాజకీయ కుట్రల గురించి వివరించిన పవన్ కల్యాణ్ జాగ్రత్తగా ఉండాలని పార్టీ నేతలను హెచ్చరించారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై ఇంత జరుగుతున్నా చాలామంది మాట్లాడటంలేదని మండిపడ్డారు. వైఎస్సార్సీపీ తప్పుడు ప్రచారాన్ని ఎందుకు తిప్పి కొట్టడం లేదని నేతలను ప్రశ్నించారు. మహిళల విషయాలలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఆడపిల్లలకు తమ చేయి తగిలినా రేప్ చేశారని ప్రచారం చేస్తారన్నారు. అన్నింటికీ తానే మాట్లాడితే ఇక ఎమ్మెల్యేలు, మంత్రులు, పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు ఎందుకని ప్రశ్నించారు.

**త్వరలో 32 మందితో క్రమశిక్షణ కమిటీ**

నేతలను వారి కుటుంబ సభ్యులను ఇష్టం వచ్చినట్టు మాట్లాడతారని జాగ్రత్తగా ఉండాలని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. సిద్ధాంత, సబ్జెక్ట్ పరంగా మాట్లాడాలని సూచించారు. త్వరలో 32 మందితో క్రమశిక్షణ కమిటీ ఏర్పాటు చేస్తామన్న పవన్ జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీలో మార్పులు చేస్తామన్నారు. వ్యక్తిగత వ్యవహారాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, తమ వల్ల పార్టీకి నష్టం కలుగుతుందని పవన్ అన్నారు. శాంతి భద్రతల సమస్యలు రాకుండా చూడాలన్న అధినేత భౌతిక దాడులు జనసేన విధానం కాదన్నారు. విమర్శలకు విషయంతోనే సమాధానం చెబుదామన్నారు.

**తీవ్ర ఉత్కంఠ మధ్య**

## తుది జాబితాలు

**అభ్యర్థులకు బీ ఫారాలు అప్పగింత**

**టి మీడియా, ఫిబ్రవరి 4 , బెల్లంపల్లి:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపాలిటీలో ఎట్టకేలకు అభ్యర్థుల జాబితాలు విడుదల చేశారు. నామినేషన్ల ఉపసహరణ ప్రక్రియ దృష్ట్యా మంగళవారం సాయంత్రం వరకు ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ అభ్యర్థుల పేర్లు వెలుగులోకి వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను ఎమ్మెల్యే గడ్డం వినోద్, డీసీసీ రఘునాథరెడ్డి ప్రకటించగా మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తన కార్యాలయంలో బీఆర్ఎస్ అభ్యర్థుల పేర్లను వెల్లడించారు. అలాగే బీజేపీ, సీపీఐలు కూడా అభ్యర్థులను ప్రకటించాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ 34 వార్డుల్లో అభ్యర్థులను ప్రకటించగా, బీజేపీ 20, సీపీఐ 6 వార్డుల్లో అభ్యర్థులను రంగంలోకి దింపింది. ఈ మేరకు ఆయా పార్టీలు తమ అభ్యర్థుల బి ఫారాలను ఎన్నికల అధికారులకు మూడు గంటలకు ముందే అందజేశారు.

**కాంగ్రెస్ అభ్యర్థులు వీరే..**

బెల్లంపల్లి ఒకటవ వార్డు అభ్యర్థిగా మాదరి లక్ష్మి, రెండవ వార్డుకు గోమాస ప్రవీణ్ కుమార్, మూడవ వార్డుకు పోరండ్ల సత్యవతి, నాలుగవ వార్డుకు పంగ శాంత, ఐదవ వార్డుకు పేరపల్లి పరమేష్, ఆరవ వార్డుకు దుబాసి వరలక్ష్మి వెంకటస్వామి, ఏడవ వార్డుకు దావా స్వాతి, ఎనిమిదవ వార్డుకు వీ.ఎ. నిజామొద్దీన్, తొమ్మిదవ వార్డుకు రొడ్డ శారద, 10వ వార్డుకు డీకొండ పద్మ, 11వ వార్డుకు గాలి సుమలత, 12వ వార్డుకు జర్పుల లక్ష్మి, 13వ వార్డుకు బండి ఉమ, 14వ వార్డుకు ముక్కెర సోమశేఖర్, 15వ వార్డుకు చింతల వసంత, 16వ వార్డుకు రేగుంట రమాదేవి, 17వ వార్డుకు రాగంశెట్టి సత్యనారాయణ, 18వ వార్డుకు తస్లీమా సుల్తానా,



19వ వార్డుకు కాంపల్లి దయామణి, 20వ వార్డుకు మత్తమారి సరస్వతి. 21వ వార్డుకు ఎలుక ఆకాష్, 22వ వార్డుకు ఆకుల లలిత, 23వ వార్డుకు జంగం కల్పన, 24వ వార్డుకు దామెర విజయలత, 25వ వార్డుకు కంకటి ప్రణిత, 26వ వార్డుకు ఇప్ప కుమారస్వామి, 27వ వార్డుకు బేటి శ్రావణ్ కుమార్, 28వ వార్డుకు చిప్ప అర్చన, 29వ వార్డుకు మేడి పున్నంచంద్, 30వ వార్డుకు గెల్లి విజయలక్ష్మి, 31వ వార్డుకు గెల్లి సంధ్య, 32వ వార్డుకు నీలి హారిక, 33వ వార్డుకు బండి రజిత, 34వ వార్డుకు గడ్డం కవితలు బరిలో ఉన్నారు.

**బీఆర్ఎస్ అభ్యర్థులు వీరే..**

బీఆర్ఎస్ పార్టీ ఒకటవ వార్డు అభ్యర్థిగా కొయ్యడ ప్రసన్న, రెండవ వార్డు అభ్యర్థిగా సబ్బని అరుణ్, మూడవ వార్డుకు లక్కాకుల సౌజన్య, నాలుగవ వార్డుకు ఈట కమల, ఐదవ వార్డుకుగోగర్ల స్వప్న, ఆరవ వార్డుకు సల్ల కృష్ణవేణి, ఏడవ వార్డుకు ఆరే వరలక్ష్మి, ఎనిమిదో వార్డుకు అబ్దులా నయీం, తొమ్మిదో వార్డుకు కంపెల్లి రాజం, పదవ వార్డు అభ్యర్థిగా తోడే మల్లమ్మ, 11వ వార్డుకు మోర అనసూర్య (మానస), 12వ వార్డుకు తిరుమల వాసు, 13వ వార్డుకు దొంగల రాజ్‌కుమార్, 14వ వార్డుకు అసది మధుకర్, 15వ వార్డుకు రామగిరి మాధవి, 16వ వార్డుకు కత్తి శ్రీనివాస్, 17వ వార్డుకు రాపెల్లి విజయ్ కుమార్, 18వ వార్డుకు బత్తుల అనిత, 19వ వార్డుకు షేక్ షమేమ్, 20వ వార్డుకు తాండ్ర స్రవంతి రామకృష్ణ, 21వ వార్డుకు రాజనాల రమేష్, 22వ వార్డుకు ఆదూరి ప్రవళిక, 23వ వార్డుకు మధుసుల శ్రుతి, 24వ వార్డుకు కొత్తూరి వరలక్ష్మి, 25వ వార్డుకు డి. స్వరూప, 26వ వార్డుకు రేణికుంట్ల సరిత, 27వ వార్డుకు బైరం రాజేందర్, 28వ వార్డుకు గద్దల ధర్మేందర్, 29వ వార్డుకు రాజులాల్ యాదవ్, 30వ వార్డుకు వీణ. జరీనా, 31వ వార్డుకు బండారి స్రవంతి, 32వ వార్డుకు దేవ రజిత, 33వ వార్డుకు మోతే స్రవంతి, 34వ వార్డుకు గోలి సదానంద్ లు బరిలో ఉన్నారు.

**బీజేపీ అభ్యర్థులు వీరే...**

బెల్లంపల్లి మున్సిపాలిటీ బీజేపీ నుంచి రెండవ వార్డు అభ్యర్థిగా పట్టి వెంకటకృష్ణ, నాలుగవ వార్డు అభ్యర్థి ఎనగందుల మౌనిక, ఐదవ వార్డుకు సముద్రాల సుధాకర్, ఆరవ వార్డుకు ఉప్పు లక్ష్మి, ఎనిమిదవ వార్డుకు గోలి శ్రీనివాస్, తొమ్మిదవ వార్డుకు బాగ్ మోహన్, 11వ వార్డుకు గుర్రం శ్రావణి, 12వ వార్డుకు బుక్య రాజు, 14వ వార్డుకు కళ్ళెపెల్లి నవీన్, 16వ వార్డుకు కోయల్కర్ గోవర్ధన్, 18వ వార్డుకు రచ్చ స్వప్న, 20వ వార్డుకు దార రాజేష్, 21వ వార్డుకు కోల అరుణ్ కుమార్, 23వ వార్డుకు నిట్ట అరుణాసుందరి, 26వ వార్డుకు ఇప్ప స్వామి, 27వ వార్డుకు గంగారపు రమేష్, 28వ వార్డుకు గాండ్ల మహేష్, 29వ వార్డుకు కోడి రమేష్, 30వ వార్డుకు ఎర్రోజు స్రవంతి, 34వ వార్డుకు కొక్కుల రామ్మూర్తిలు పోటీలో ఉన్నారు.

**సీపీఐ అభ్యర్థులు వీరే...**

సీపీఐ పార్టీ తరపున ఐదవ వార్డు నుంచి శనిగారపు రాజేందర్, ఆరవ వార్డు నుంచి నాతరి సునీత, ఎనిమిదో వార్డు నుంచి బియ్యాల ఉపేందర్, 10వ వార్డు నుంచి గుర్రాల శారద, 23వ వార్డు నుంచి పాతకుల సౌజన్య, 26వ వార్డు నుంచి కాసిపేట స్వర్ణలతలు పోటీ చేస్తున్నారు.

## గోల్డెన్ తులిప్ బ్యాంకెట్ హాల్ ప్రారంభం



**టీ మీడియా, ఫిబ్రవరి 4 ,పెద్దపల్లి:**పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా నూతనంగా నిర్మించిన గోల్డెన్ తులిప్ బ్యాంకెట్ హాల్ ను రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గోల్డెన్ తులిప్ బ్యాంకెట్ హాలు యాజమాన్యం మంత్రి ని ఎమ్మెల్యేని సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు , గోల్డెన్ తులిప్ బ్యాంకెట్ హాల్ యాజమాన్యం , తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన

**-డిప్యూటీ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్**




**టి మీడియా, జనవరి 4, మేడ్చల్:**దుండిగల్ సర్కిల్ పరిధిలో స్పెషల్ శానిటేషన్ లో భాగంగా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ మల్లంపేట్ ఏరియాలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించినారు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ లో భాగంగా డోర్ టు డోర్ నుండి వచ్చే చెత్తను తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి స్వచ్ఛ ఆటోలకు అందించే విధంగా అందరికి అవగాహన చేసినారు, బుధవారం జడ్.పి.హెచ్.ఎస్ గాగిలాపూర్ పిల్లలకు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పైన వివరించినారు, ఈ కార్యక్రమంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ డిఈ ఈ అన్వేష్ రెడ్డి, ఏ ఈ ఈ అశోక్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సాత్విక్, జవాన్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## హత్య కేసు చేదించిన పోలీసులు

**టి మీడియా, జనవరి 4,మేడ్చల్:**వృద్ధురాలి హత్య కేసును 24 గంటల్లో పోలీసులు ఛేదించారు. హత్య సమాచారం అందుకున్న దుండిగల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని స్థానికులు,కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ఎస్ ఓ టి పోలీసుల, సీసీఎస్ పోలీసుల సహకారంతో దర్యాప్తు ముమ్మరం చేసి నిందితురాలిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. దుండిగల్ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఏసీపీ శంకర్ రెడ్డి వివరాలు వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



మెదక్ జిల్లా కు చెందిన పి.కవిత(36) 15 రోజుల క్రితం నగరానికి వచ్చి ఇంట్లో పనిలో చేరిందన్నారు. వృద్ధురాలు చిన్నబట్టిని సుశీలమ్మ (85) తో పాటు ఆమె మనవడు మాత్రమే ఉంటారు.చర్చి గాగిల్లపూర్ లో ఏర్పాటు చేసిన సీసీ ఫుటేజీ,గోల్డ్ షాప్ దగ్గర ఏర్పాటు చేసిన సీసీ ఫుటేజీ ఆధారంగా వివరాలు సేకరించి నిందితురాలిని అరెస్ట్ చేసి విచారించగా నేరం ఒప్పుకుందన్నారు. క్రైం నంబర్ 108/2026 అండర్ సెక్షన్ 103,305 బిఎన్ఎస్ యాక్ట్ ప్రకారం మేడ్చల్ కోర్టులో ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. దుండిగల్ సీఐ.పి.సతీష్, డి ఐ ఎం. బాల్ రెడ్డి, సీసీఎస్ ఇన్స్పెక్టర్ పి.దాలి నాయుడు,ఎస్ ఓ టి ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్ రెడ్డి, ఎస్ ఓ టి ఎస్ ఐ లు రాజేష్, శ్రీనివాస్,రాం మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎస్ ఈ చిన్నారెడ్డి




**టి మీడియా, ఫిబ్రవరి 4 , కూకట్ పల్లి .** కూకట్ పల్లి జి హెచ్ ఎం సి జోనల్ ఆఫీసులో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు ఏసీబీ అధికారులు. బుధవారం ( ఫిబ్రవరి 4 ) జరిగిన ఈ తనిఖీల్లో రూ. 15 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు రాజు చిన్నారెడ్డి. టెండర్ విషయంలో చిన్నారెడ్డి లంచం డిమాండ్ చేయడంతో ఏసీబీని ఆశ్రయించాడు బాధితుడు. ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులుకూకట్ పల్లి జి హెచ్ ఎం సి జోనల్ ఆఫీసుపై దాడులు నిర్వహించి చిన్నారెడ్డిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఇదే ఆఫీసులో మ్యూటేషన్ విషయంలో లంచం తీసుకుంటూ రెవెన్యూ శాఖ సీనియర్ అసిస్టెంట్ కూడా పట్టుబడ్డట్లు తెలిపారు ఏసీబీ అధికారులు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.ఇదిలా ఉండగా.. బండ్లగూడ జోన్ పరిధిలో జరిపిన సోదాల్లో డిప్యూటీ ఎడ్యుకేషన్ జూనియర్ అసిస్టెంట్ రూ. 10 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డట్లు తెలిపారు ఏసీబీ అధికారులు. ప్రభుత్వ అధికారులు లంచం డిమాండ్ చేస్తే తమకు ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు ఏసీబీ అధికారులు. లంచం డిమాండ్ చేసిన ఎవరినైనా వదలమని.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు అధికారులు.

## పార్లమెంట్ ప్రజాస్వామ్య దేవాలయం

**- చర్చకు భయం ఎందుకు?**

**- ప్రియాంక గాంధీ ఫైర్**



**టి మీడియా, ఫిబ్రవరి 4 ,ఢిల్లీ బ్యూరో :** పార్లమెంట్ సమావేశాల వేళ అధికార పక్షం తీరుపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశాల సమయంలో ప్రతిపక్షాల గొంతు నొక్కడం ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని విమర్శించారు. ప్రభుత్వం భయపడుతుంది కాబట్టే ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని సభలో మాట్లాడనివ్వడం లేదన్నారు. పార్లమెంటు అనేది ప్రజాస్వామ్య దేవాలయమని, అక్కడ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తే అభ్యంతరం ఏంటని ఆమె ప్రశ్నించారు. పార్లమెంట్ ప్రాంగణంలో ఆమె మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా పార్లమెంట్ ఎంపీల సస్పెన్షన్? గురించి కూడా ప్రియాంక ప్రస్తావించారు. 'కొత్తగా ఏం జరిగింది? ఈ విధంగా జరగడం ప్రతి సమావేశంలోనూ మీరు చూస్తున్నారు. ఈ సమస్య కేవలం ప్రతిపక్ష నాయకులను మాట్లాడనివ్వకపోడం మాత్రమే కాదు. ఇది దేశ ప్రజాస్వామ్యానికి సంబంధించిన ప్రాథమిక సమస్య. పార్లమెంట్ ఒక దేవాలయం. ఇక్కడ ఎవరైనా తమ అభిప్రాయాలను వ్యక్తపరచవచ్చు" అని ప్రియాంక పేర్కొన్నారు.
మరోవైపు, మాజీ ఆర్మీ చీఫ్? ఎం ఎం నరవణే రాసిన పుస్తకం గురించి కూడా ఆమె మాట్లాడారు. అందులో జాతీయ భద్రతా సవాళ్లకు సంబంధించిన కీలక అంశాలు ఉన్నాయని ఆరోపించారు. 'నాకు తెలిసినంత వరకు ఆ పుస్తకంలో, చైనా దళాలు మన దేశంపై దాడి చేసినప్పుడు మన అగ్రనాయకత్వం ఎలా స్పందించిందో తెలియజెప్పే అంశాలు అందులో ఉన్నాయి' అని ప్రియాంక పేర్కొన్నారు.
ఎప్?స్టీన్? ఫైల్స్? గురించి కూడా ప్రియాంక ప్రశ్నలను లేవనెత్తారు. ఈ విషయం గురించి పార్లమెంట్?లో కాకుండా మరెక్కడ ప్రస్తావించాలని ప్రియాంక ప్రశ్నించారు. ఈ విషయంపై రాహుల్ గాంధీని సమర్థిస్తూ ఆమె ప్రియాంక మాట్లాడారు. రాహుల్?గాంధీ పార్లమెంట్?లో మాట్లాడకుండా ఆయన్ను లక్ష్యంగా చేసుకున్నారని విమర్శించారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన

**డిసి అర్బి డిఎస్పీ బాలాజీ నాయక్**



**టీ మీడియా ,ఫిబ్రవరి 4, ఆత్మకూరు:**అమరచింత మండల కేంద్రంలో భద్రతా పరిస్థితులపై ఆరాఎన్నికల శాంతికి భంగపరిచే ప్రయత్నాలు ఏవైనా కఠిన చర్యలు తప్పవు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి. శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా అన్ని వర్గాల ప్రజలు సహకరించాలనిమున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ఆత్మకూరు, అమరచింత మున్సిపాలిటీ ల పరిధిలోని,పాఠశాల ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను వనపర్తి డిసిఆర్బి డిఎస్పీ బాలాజీ విస్తృతంగా పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా, పారదర్శకంగా నిర్వహించడమే లక్ష్యంగా ఈ పరిశీలన చేపట్టినట్లు తెలిపారు.
ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద చేపట్టనున్న భద్రతా ఏర్పాట్లపై ఆత్మకూరు సీఐ శివకుమార్,ఆత్మకూరు ఎస్సై, జయన్న అమరచింత ఎస్సై, స్వాతి ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ రోజున ఓటర్లు ఎలాంటి భయం లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే పోలింగ్ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తించాలని, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల పరిధిలో 100 మీటర్ల నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రజలు తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని డిఎస్పీ గారు స్పష్టం చేశారు. ఎలాంటి ప్రలోభాలు, గుంపులుగా చేరడం, అనుమానాస్పద కదలికలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు.అదేవిధంగా అమరచింత జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని కూడా పరిశీలించారు. అమరచింత ఆత్మకూరు ఖానాపూర్‌లో ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టీ చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసిన డిఎస్పీ గారు, అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి అప్రమత్తంగా తనిఖీలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ రూ.50,000/- కంటే ఎక్కువ నగదు తరలించాలంటే తప్పనిసరిగా సరైన ఆధారాలు చూపించాలని, లేనిపక్షంలో నగదు సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సీఐ శివకుమార్, ఆత్మకూరు ఎస్సై జయన్న, అమరచింత ఎస్సై స్వాతి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# హాయ్ కన్నా అంటూ అమాంతం దోపిడీ

**- తియ్యని మాటలతో వలపు వల**

**టి మీడియా, ఫిబ్రవరి 4 , హైదరాబాద్ బ్యూరో :** హాయ్ అంటూ మాటకలుపుతారు. హస్కీ వాయిస్‌తో మాట్లాడుతూ రెచ్చగొడతారు. కాలక్షేపం కోసమంటూ చాటింగ్ మొదలుపెట్టి అర్థరాత్రులు హఠాత్తుగా వీడియోకాల్స్‌లో ప్రత్యక్షమవుతారు. తీపి కబుర్లతో వలపు వల విసురుతారు. అంతే ఆ టైంలో ఏమాత్రం స్పందించినా వారి ఉచ్చులో చిక్కుకున్నట్లే ఇంతకీ ఎవరు వారు అర్థరాత్రులు ఫోన్‌లు చేయాల్సిన అవసరం ఏమొచ్చింది వారికి? తెలియని వ్యక్తులతో మాట్లాడి ఏం చేస్తారు? ఒకవేళ వారితో మాట్లాడితో మనకు వచ్చే నష్టం ఏముందనుకుంటున్నారా? వారి వలపు వలకు చిక్కి విలవిలలాడిన వారిని అడిగితే తెలుస్తుంది ఆ బాధ ఎలా ఉంటుందో?

### ఇన్?స్టంట్? లవ్? ఉచ్చులో పడ్డావంటే అంతే

ఆకట్టుకునే మాటలు గంటలకొద్ది తీపి కబుర్లు. నువ్వులేక నేనుండలేనంటూ సినిమా డైలాగ్‌లు. కష్టాల్లో ఉన్నానంటూ సానుభూతి కోరుతుంది. నీకు కష్టం వచ్చిందంటే కన్నీరు పెట్టుకుంటుంది. ఎడబాటు భరించలేనంటూ క్షణానికొక మెసెజ్ పంపుతుంది. ఇక గుడ్ మార్నింగ్, గుడ్‌నైట్‌ల సంగతి సరేసరి. అన్నం తిన్నావా కన్నా, జాగ్రత్త నాన్నా అంటూ ప్రేమ ఒలకబోస్తుంది. పరిచయమైన పదిరోజుల్లోనే ఉక్కిరిబిక్కిరి చేసే ఈ ఇన్‌స్టంట్ లవ్ ఉచ్చులో పడ్డావంటే సుడిగుండంలో చిక్కుకున్నట్లే. మాయమాటలతో బురిడీ కొట్టించే హానీట్రాప్ ముఠాలు ఈ మధ్య కాలంలో చెలరేగిపోతున్నాయి. హైదరాబాద్‌లో ఇటీవల హానీట్రాప్ కేసులో పెరిగిపోతున్నాయి. తియ్యని మాటలతో యువకులనే కాదు. పెళ్లయిన వారినీ బోల్తాకొట్టిస్తున్నారు. విద్యార్థులు, విద్యావంతులు ఈ ముఠాల మాయాజాలంలో చిక్కి సర్వం సమర్పించుకుంటున్నారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో అందమైన అమ్మాయిల ఫొటోలు ప్రొఫైల్స్‌గా పెట్టి చాటింగ్ మొదలుపెడుతున్నారు.

### వీడియో కాల్స్ వస్తే లిఫ్ట్ చేయకండి

పరిచయం పెంచుకుని ఫోన్ నెంబర్లు సేకరిస్తారు. కొద్దిరోజుల తర్వాత హఠాత్తుగా అర్థరాత్రులు వీడియో కాల్ చేసి మాట్లాడతారు. ఉన్నట్టుండి నగ్నంగా మారిపోతారు. ఆ వీడియోను రికార్డుచేసి ఆ తర్వాత బెదిరింపులకు దిగుతున్నారు. లేకుంటే వాటిని సోషల్ మీడియాలో పోస్టు చేస్తామని, బంధువులకు పంపుతామని బెదిరించి డబ్బులు గుంజుతున్న కేసులు పెరిగిపోయినట్లు పోలీసులు తెలిపారు. తెలియని ఫోన్ నెంబర్ల నుంచి వీడియో కాల్ చేస్తే వీలైనంత వరకు లిఫ్ట్ చేయవద్దని పోలీసులు సూచించారు.

తెలియని వారి నుంచి వీడియో కాల్స్? వచ్చినప్పుడు దానికి వెంటనే ఆనర్స్? చేయకూడదు. ఎవరైతే వీడియో కాల్స్? చేస్తారో అవతలి వ్యక్తి ఎటువంటి పరిస్థితిలో ఉన్నారో? ఎందుకు చేశారో? మనకు తెలియదు. తెలియని నెంబర్? నుంచి కాల్స్? వస్తే ఒక్కసారి ఆగి నిర్ణయం తీసుకోవడం మంచిది. ఇటీవల చాలా ఘటనలు జరిగాయి. తెలియని నెంబర్? నుంచి వీడియో కాల్స్? వచ్చినప్పుడు, అవతలి వారు న్యూడ్?గా ఉండి వారితో మనం మాట్లాడే క్రమంలో వారు ఆ ప్రాసెసంతా రికార్డు చేసి దాన్ని మళ్లీ మనకే చూపించి బెదిరించడం వంటివి చేస్తుంటారు. ఇలాంటి వాటికి దూరంగా ఉండాలంటే మీకు తెలియని నెంబర్ల నుంచి వీడియో కాల్స్ వస్తే ఒక్కటికి రెండుసార్లు ఆలోచించి దానిపై కంఫర్మేషన్? చేసుకున్నాకే మాట్లాడడం మంచిది." – అరవింద్ బాబు, డీసీపీ, సైబర్ సెల్

### ఇటీవర జరిగిన ఘటన

హైదరాబాద్ ఎస్సార్?నగర్‌కు చెందిన ఓ వ్యక్తిని ఇదే విధంగా దోచుకున్నారు. మరికొన్ని ముఠాలు తెలివిగా పోలీసులమంటూ ఫోన్‌చేసి మీరు అశ్లీల వీడియోలు చూస్తున్నారని, మీపై కేసు నమోదైందంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. పరువు పోతుందన్న భయంతో బాధితులు అడిగినంత సమర్పించుకుంటున్నారు. మరికొన్ని కేసుల్లో అమ్మాయిల మాదిరిగానే చాటింగ్ చేసి వాటిని స్క్రీన్‌షాట్‌లు తీసి తిరిగి వారికే పంపించి డబ్బులు గుంజుతున్నారు. ఎవరైనా ఈ విధంగా బెదిరిస్తే భయపడిపోవద్దని ఫిర్యాదు చేస్తే తప్పకుండా సాయం చేస్తామని పోలీసులు తెలిపారు.

### నెలలో 20కి పైగా కేసులు నమోదు

గత నెలరోజుల వ్యవధిలోనే హైదరాబాద్‌లో 20కి పైగా హానీట్రాప్ కేసులు నమోదయ్యాయి. బయటకు చెబితే పరువుపోతుందని కుమిలిపోతున్నవారు ఇంకా చాలామంది ఉన్నారు. కేవలం డబ్బులు పోగొట్టుకోవడమే గాక మానసిక వేదనను అనుభవిస్తున్నారు. సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో స్నేహం చేసేప్పుడు చాలా అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు



# కొల్లేరులో రాజహంసల సందడి

**- వేల సంఖ్యలో వచ్చిన ఫ్లెమింగోలు**

**టి మీడియా, ఫిబ్రవరి 4 , కొల్లేరు :** సాధారణంగా ఉపాధి కోసం మనుషులు వేరే ప్రాంతాలకు వలస వెళ్తూ ఉంటారు. ఆ విషయం మనకు తెలుసు! కానీ కొన్ని రకాల పక్షులు కూడా ఆహారం, ఆవాసం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్తుంటాయి. అలా మన దేశానికి కూడా వస్తాయి. అందులో ఒకటి ఫ్లెమింగోలు. సైబీరియాకు చెందిన ఈ పక్షులు శీతాకాలంలో వలస వెళ్తుంటాయి. సైబీరియాలో ఎక్కువగా చలి ఉండటమే ఫ్లెమింగోలు వలసలకు ప్రధాన కారణం. ఆ ప్రాంతంలో ఒక్కోసారి మైనస్ డిగ్రీ సెంటీగ్రేడ్‌లలో ఉష్ణోగ్రత నమోదవుతుంది. ఫ్లెమింగోలు ఎక్కువగా నీటి వనరుల దగ్గరే జీవిస్తాయి. కానీ శీతాకాలంలో అక్కడ చలి తీవ్రతకు నదులతో పాటు సరస్సులు కూడా గడ్డకట్టుకుపోతాయి. దాంతో వాటికి ఆహారం దొరకడం కష్టం అవుతుంది. చేపలు, కీటకాలు ఏమీ కూడా ఉండవు. అందుకే ఇండియాతో పాటు చైనా, శ్రీలంక, నేపాల్ వంటి దేశాలకు వలస వెళ్తుంటాయి. ఈ ప్రాంతాల్లోనూ చలి ఉన్నా సైబీరియాతో కంటే తక్కువే ఉంటుంది.

### కొల్లేరులో గ్రేటర్ ఫ్లెమింగోలు

గ్రేటర్ ఫ్లెమింగో పక్షులు కొల్లేరులో సందడి చేస్తున్నాయి. రాజహంస, సముద్రపు చిలకగా మన రాష్ట్రంలో పిలుచుకునే ఈ పక్షులు ఇక్కడికి చాలా అరుదుగా వస్తుంటాయి. లోతు తక్కువగా ఉండే ఉప్పునీటి కయ్యలు, సముద్ర తీర ప్రాంతాల్లోనే ఈ పక్షులు ఎక్కువగా సంచరిస్తుంటాయి. అయితే రెండు సంవత్సరాలకు ముందు వరకు పదుల సంఖ్యలో కనిపించిన ఈ విహంగాలు ప్రస్తుతం వేల సంఖ్యలో కొల్లేరుకు వచ్చాయి. అంతర్జాలం, సినిమాల్లో మాత్రమే కనిపించే ఫ్లెమింగోలు కొల్లేరు వాసుల చెంతకే వచ్చి చేస్తున్న నృత్య విన్యాసాలతో చూపరులు తన్మయత్వం పొందుతున్నారు.

### విశిష్ట అతిథి

ఫ్లెమింగోలు 4.5 అడుగుల ఎత్తు కలిగి 2–4 కేజీల బరువు ఉంటాయి. కాళ్లు, ఛాతీ, ముక్కు గులాబీ రంగులో ఉండి శరీరం మొత్తం తెల్లటి వర్ణంతో కనువిందు చేస్తాయి. ముక్కు కింద నుంచి నాభి వరకు మెడ వంపు తిరిగి ఉంటుంది. ముక్కు చివర నల్లటి మచ్చతో కళ్లు పసుపు రంగులో కనిపిస్తాయి. ఈ విహంగాలు ఆహారం కోసం మాత్రమే కొల్లేరుకు ప్రతి సంవత్సరం వలస వస్తుంటాయి.

వీటి సంతతి ఎక్కువగా మన దేశంతోపాటు పాకిస్థాన్, ఉత్తర, దక్షిణ, సెంట్రల్ అమెరికా, శ్రీలంక, దక్షిణ యూరప్, సముద్ర తీర ప్రాంతాల్లో అధికంగా ఉంటాయి. మనదేశంలో గుజరాత్ రాష్ట్రంలో గుంపులు గుంపులుగా గ్రేటర్ ఫ్లెమింగోలు నివాసం ఉంటాయి. ఫ్లెమింగోలు విత్తనాలు, నత్తలు, రొయ్యలను ఆహారంగా తీసుకుంటాయి.

నీటిలో ముక్కును 20 సెకన్ల పాటు ఉంచి నీరు, ఆహారం గ్రహించి 20 సెకన్ల తరువాత తల భాగం పైకెత్తి నీటిని ముక్కుకి ఉండే రంధ్రాల ద్వారా బయటికి వదిలేస్తాయి. ఈ ఫ్లెమింగోలు ప్రతి సీజన్‌కు ఒక గుడ్డు మాత్రమే పెడుతోంది. పొదిగిన గుడ్డు నుంచి పిల్ల బయటకు వచ్చేటప్పుడు నలుపు రంగులో, కానీ కొద్ది రోజుల తర్వాత గోధుమ, బూడిద రంగులో ఉండి ఆ తరువాత తెల్లగా మారుతుంది.

రాత్రి సమయంలో 600 కిలోమీటర్లకు పైగా ప్రయాణం చేసే ఫ్లెమింగోలు పగటి వేళ నీటిలో మాత్రమే సేద తీరుతాయి. వర్షాలు ప్రారంభమవగానే ఫ్లెమింగోలు తమ ప్రాంతాలకు తిరిగి వెళ్లిపోతాయి. కొల్లేరు ప్రాంతానికి 1000 నుంచి 1500 గ్రేటర్ ఫ్లెమింగో పక్షులు వచ్చాయని అటవీశాఖ డీఎఫ్‌వో విజయ తెలిపారు.

# మున్సిపల్ ప్రచారానికి పవన్ కల్యాణ్

**- బీజేపీకి మద్దతు ప్రకటించిన జనసేనాని**



**టి మీడియా, ఫిబ్రవరి 4 , హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ పురపాలక ఎన్నికల్లో జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్? కల్యాణ్ ప్రచారం నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 7,9 తేదీల్లో బీజేపీ అభ్యర్థుల తరఫున మున్సిపాలిటీల్లో ప్రచారం చేసేందుకు ఆయన తెలంగాణ రానున్నారు. ఈ విషయాన్ని జనసేన కేంద్ర కార్యాలయం అధికారికంగా వెల్లడించింది. ఎన్నికల ప్రచారానికి సంబంధించిన రూట్?మ్యాప్?ను త్వరలో ప్రకటించనున్నారు.

**పవన్? కల్యాణ్?తో తెలంగాణ బీజేపీ నేతల భేటీ**

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈసారి అత్యధిక స్థానాల్లో గెలుపొందడమే లక్ష్యంగా బీజేపీ వ్యూహాలను రచిస్తోంది. ఓవైపు పార్టీ శ్రేణులందరినీ ఒక్కతాటిపైకి తీసుకొస్తూ మరోవైపు ప్రముఖులతో ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఏపీ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్? కల్యాణ్?ను తెలంగాణ బీజేపీ నేతలు కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సందర్భంగా వారి మధ్య పలు అంశాలు చర్చకు వచ్చినట్లుగా తెలిసింది.

**పురపాలక ఎన్నికల్లో బీజేపీకి పవన్? కల్యాణ్ మద్దతు**

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్? రావులు మంగళవారం ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్? కల్యాణ్?తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, పురపాలక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించినట్లుగా ఆ పార్టీ నేతలు వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల్లో జనసేన తరఫున బీజేపీకి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లుగా పవన్ స్పష్టం చేశారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఏపీలో కూటమి ధర్మాన్ని ఏవిధంగానైతే పాటిస్తున్నారో ఇక్కడ కూడా అదే స్ఫూర్తితో బీజేపీ విజయానికి జనసేన సైనికులు కృషి చేస్తారని భరోసా ఇచ్చినట్లు తెలిపారు. బీజేపీ అభ్యర్థుల గెలుపునకు రాష్ట్రంలో పర్యటించేందుకు, బహిరంగ సభల్లో పాల్గొనేందుకు పవన్ సానుకూలంగా స్పందించారని రామచందర్ రావు వెల్లడించారు.

**లేఖ విడుదల చేసిన జనసేన పార్టీ**

మరోవైపు బీజేపీకి మద్దతు ప్రకటిస్తున్నట్లు జనసేన కేంద్రకార్యాలయం కూడా ఓ లేఖను విడుదల చేసింది. తెలంగాణలో జరగబోయే పురపాలక ఎన్నికల ప్రచారంలో జనసేన అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్? పాల్గొనాలని నిర్ణయించుకున్నట్లుగా అందులో పేర్కొంది. ఫిబ్రవరి 7,8 తేదీల్లో పలు మున్సిపాలిటీల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం తెలిపింది. అయితే పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఇంకా విడుదల కావాల్సి ఉంది. సినీనటుడిగా, రాజకీయనేతగా పవన్?కు ఉన్న చరిష్మాను బీజేపీ ఉపయోగించుకోవాలని భావిస్తోంది ఈ నేపథ్యంలోనే పురపాలక ఎన్నికల్లో ఆయనతో ప్రచారం చేయించాలని నిర్ణయించినట్లుగా తెలిసింది.

**బీజేపీ దృష్టి ఈ మూడింటిపైనే**

సార్వత్రిక ఎన్నికల్లో ఎనిమిది స్థానాలు కైవసం చేసుకున్న బీజేపీ ప్రస్తుతం జరిగే మున్సిపల్ ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధించాలన్న ప్రయత్నాల్లో 7 నగరపాలక సంస్థలకు ఎన్నికలు జరుగుతుండగా ఇందులో 3 చోట్ల బీజేపీ ఎంపీలున్నారు. నిజామాబాద్? ఎంపీతో పాటు ఎమ్మెల్యే కూడా ఉండగా, కరీంనగర్? నుంచి కేంద్రమంత్రి బండి సంజయ్?, మహబూబ్?నగర్? నుంచి పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డి.కె అరుణ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రాష్ట్రంలో ఈ మూడింటిపై బీజేపీ పూర్తిగా దృష్టి కేంద్రీకరించగా జాతీయ అధ్యక్షుడు నితిన్? నబీన్? బుధవారం మహబూబ్?నగర్? సభకు హాజరవ్వనున్నారు. కేంద్ర మంత్రి కిషన్?రెడ్డి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్?రావు, ఎంపీ లక్ష్మణ్? తదితరులతో పాటు కేంద్రం నియమించిన త్రిసభ్య కమిటీ సభ్యులు కూడా ఎన్నికల ప్రచారంలో పాల్గొనున్నారు.

## అటవీ మార్గంలో రోజూ 7కి.మీ. సైకిల్‌పై వెళ్లి చదువు

**- ఆ గ్రామంలో 1రేష్ట్ర పరీక్షలు రాస్తున్న తొలి విద్యార్థిని**



**టి మీడియా, ఫిబ్రవరి 4 , జల్పాయిగురి :** అదో మారుమూల ప్రాంతం. టౌన్‌కు వెళ్లాలంటే మార్గమధ్యలో ఉన్న అటవీ మార్గాన్ని దాటుకుని వెళ్లాల్సిన పరిస్థితి. అంతేకాదు, ఆ ప్రాంతంలో ఎన్నో వన్యమృగాలు నిత్యం సంచరిస్తూ ఉంటాయి. ఇంతటి కఠినమైన పరిస్థితుల్లోనూ ఓ విద్యార్థిని 7 కిలోమీటర్లు సైకిల్?పై ప్రయాణిస్తూ ప్రతిరోజూ పాఠశాలకు వెళ్లింది. ఇప్పుడు పదో తరగతి పరీక్షలు రాస్తోంది. ఆ మారుమూల గ్రామంలోని ప్రజలు కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. వెనకబడిన ఆ ప్రాంతంలో పదో తరగతి పరీక్షలు రాస్తున్న మొదటి విద్యార్థి ఈమెనే కావడం విశేషం. బంగాల్?లోని జల్పాయిగురి జిల్లా మైనాగురి బ్లాక్?లో బుధురామ్? బన్?బస్తి అనే గ్రామం ఉంది. ఆ గ్రామంలో 27 కుటుంబాలు నివసిస్తున్నాయి. అయితే, ఆ ప్రాంతంలో మంచల్? ఒరాన్?, రూపాలి దంపతులు వృత్తి రీత్యా వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తునారు. వారి కుమారైనే సుమిలా(15). దంపతులిద్దరూ పెద్దగా చదువుకోలేకపోయినా తన కుమారైను ఉన్నత చదువులు చదివించాలని మంచి ప్రయోజకురాలిని చేయాలని భావించారు. ఈ నేపథ్యంలోనే కుమారై సుమిలాను రోజూ స్కూలుకు పంపేవారు. మేము పెద్దగా చదువుకోలేదు. కానీ, మా అమ్మాయిని ఎలాగైనా పై చదువులు చదివించాలని కోరుకుంటున్నాం. రోజు సుమిలా సైకిల్?పై పాఠశాలకు, ట్యూషన్?లకు అడవి దారిలో ఒంటరిగా వెళుతోంది. ఆ విషయంలో మాకు ఎప్పుడూ భయంగానే ఉంటుంది. అయినా సరే మా కుమారైను మంచిగా చదువుకొని జీవితంలో విజయం సాధించాలని మేం కోరుకుంటున్నాం" అని సుమిలా తల్లిదండ్రులు పేర్కొన్నారు.

**తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టాలి**

సుమిలా ప్రాథమిక విద్య పూర్తైన తర్వాత, ఆమెను పాన్?బారి భవానీ ఉన్నత పాఠశాలలో చేర్పించారు ఆమె తల్లిదండ్రులు. అయితే, ఆ పాఠశాల వారు ఉంటున్న గ్రామానికి సుమారు 7 కిలోమీటర్ల దూరాన ఉంది. అంతేకాదు, ఆ మార్గమంతా దట్టమైన అటవీ ప్రాంతం. సుమిలా రోజూ స్కూల్?కు వెళ్లాలంటే ఆ ప్రాంతాన్ని దాటి వెళ్లాలి. ఆ ప్రాంతంలో ఎక్కువగా ఏనుగులు, అడవి దున్నలు, ఖడ్గమృగాలు సంచరిస్తుంటాయి. ఒక్కోసారి సుమిలా తన స్కూలు ముగించుకుని ఇంటికి చేరుకునే సరికి చీకటిపడేది. అయినా, సుమిలా దేనికి భయపడేది కాదు. ఎందుకంటే, తల్లిదండ్రులు తనపై పెట్టుకున్న నమ్మకాని నిలబెట్టాలని, మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్న పట్టుదలే తనను ముందుకు నడిపించాయని సుమిలా చెప్పింది. మా గ్రామంలో సెకండరీ పరీక్ష రాసే మొదటి విద్యార్థిని నేను. మా ప్రాంత వాసులు, నా తల్లిదండ్రులు నాపై ఎంతో నమ్మకం పెట్టుకున్నారు. వారి ఆశలను నెరవేర్చేందుకు నేను ఎంతగానైనా కష్టపడతాను. ఏది ఏమైనా పరీక్షల్లో విజయం సాధించి మా గ్రామంలో విద్యా జ్యోతిని వెలిగిస్తాను." అని విద్యార్థిని సుమిలా పేర్కొంది.

**సెకండరీ పరీక్ష రాయడం మా అందరికి గర్వ కారణం!**

మరోవైపు, తన గ్రామం నుంచి కూడా పదోతరగతి చదివిన విద్యార్థిని ఒకరున్నారని ఆ గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ నివాసి బుధువా మాట్లాడారు. 'మా గ్రామంలో ఇప్పటివరకు ఎవరూ పదో తరగతి పరీక్ష రాయలేదు. సుమిలా పరీక్ష రాయడం మా అందరికి గర్వ కారణం. ఆమె పరీక్షల్లో మంచి మార్కులు సాధిస్తుందని మేమంతా ఆశిస్తున్నాం.' అని చెప్పారు.

సుమిలా ధైర్య సాహసాలను, చదువు పట్ల ఆమెకున్న ఇంట్రెస్టును తెలుసుకున్న స్థానిక అధికార యంత్రాంగం ఆమెను అభినందించారు. మారుమూల ప్రాంతం నుంచి సెకండరీ పరీక్ష రాస్తోన్న విద్యార్థిని సుమిలాను చూసి మొత్తం గ్రామం గర్విస్తోందని మైనాగురి మహిళ, శిశు సంక్షేమ కమిటీ ఛైర్ పర్సన్ పద్మమణిరాయ్ పేర్కొన్నారు. అంతేకాదు, సుమిలా ఉన్నత చదువులకోసం కావాల్సిన అన్నిరకాల సహాయ సహకారాలను అందిస్తామని ఆమె హామీ ఇచ్చారు.

## గ్రామ సభలో గంధరగోళం

**-మైక్ సెట్ లేకపోవడంపైఆగ్రహం**



**టి మీడియా,ఫిబ్రవరి 04,ఎండపల్లి:** మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్దనిర్వహించిన గ్రామసభలోతీవ్రఉద్రిక్తత చోటు చేసుకుంది. సభకు హాజరైన ప్రజలగొంతును వినిపించేందుకు, అధికారుల మాటలు అందరికీ చేరేలా కనీస సౌకర్యమైన మైక్ సెట్ ఏర్పాటు చేయకపోవడంపై గ్రామ పంచాయతీ సెక్రటరీ ప్రభాకర్ పై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహంవ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలప్రకారం గ్రామాభివృద్ధి పనులపై చర్చించేందుకు గ్రామ పంచాయతీ సెక్రటరీ ఆధ్వర్యంలోగ్రామసభనుఏర్పాటుచేశారు. వందలాది మంది హాజరైన ఈ సభలో మైక్ సెట్అందుబాటులో లేకపోవడంతో వెనుకవరుసలో ఉన్నవారికి అధికారులమాటలు వినిపించలేదని గ్రామస్తులు అసహనానికి లోనయ్యారు. గ్రామసభలోకనీసం మైక్సెట్ఎందుకు ఏర్పాటు చేయలేదని గ్రామస్తులు సెక్రటరీనినిలదీశారు. ప్రజలసమస్యలనువినకుండా, ఏదో మొక్కుబడిగా సభనుముగించేందుకే ఇలాచేస్తున్నారనిఆరోపించారు. మైక్లేకపోవడంవల్లఏ తీర్మానాలు చేస్తున్నారో తమకు అర్థం కావడం లేదని మహిళలు,వృద్ధులు వాపోయారు. సెక్రటరీ వివరణ:గ్రామస్తుల ఆగ్రహంతో అప్రమత్తమైన సెక్రటరీ మాట్లాడుతూ,సాంకేతిక కారణాల వల్ల మైక్ ఏర్పాటులో జాప్యం జరిగిందని,భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ముందు ముందు ఇలాజరిగితేఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులుహెచ్చరించడంతో సభలో కాసేపు గందరగోళం నెలకొంది.

## రొయ్య పిల్లలను వదిలిన మత్స్య శాఖ అధికారులు

**టీ మీడియా ఫిబ్రవరి 04, టేక్మాల్ ప్రతినిధి:** మెదక్ జిల్లా టేక్మల్ మండల కేంద్రంలోని టేక్మల్ పెద్ద చెరువులో ప్రభుత్వం మత్స్య శాఖ ఆధ్వర్యంలో రొయ్య పిల్లలను పంపిణీ చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మత్స్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మల్లేశం గారు హాజరై టేక్మల్ గ్రామ ఉప సర్పంచ్ మేకలకాడి శంకరయ్య హాజరై రొయ్య పిల్లలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టేక్మల్ మండల సీనియర్ నాయకులు అశిలి విద్యాసాగర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భక్తుల కిషోర్, నాయకులు కేశిరెడ్డి, రవీందర్ సార్, ధనుంజయ, బ్రహ్మారెడ్డి, భోగం బాలకృష్ణ, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సాయి శేషు గౌడ్, టేక్మల్ మత్స్య శాఖ అధ్యక్షులు సాయిలు , ఈర్నల సాయిలు , నీళ్ళ యాదగిరి , ఫీల్డ్ ఆఫీసర్ సంతోష్, గ్రామస్తుల తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సంజయ్‌పై అనర్హత పిటిషన్ కొట్టివేత

**- ఆధారాలు చూపలేకపోయారన్న స్పీకర్**



**టి మీడియా, ఫిబ్రవరి 4 , హైదరాబాద్ బ్యూరో :** జగిత్యాల శాసనసభ్యుడు సంజయ్?కు ఊరట లభించింది. ఆయనపై దాఖలైన అనర్హత పిటిషన్ స్పీకర్? గడ్డం ప్రసాద్ కుమార్ కొట్టేశారు. సంజయ్?పై అనర్హత కోరుతూ బీఆర్ఎస్? నేతలు పిటిషన్ వేశారు. దానిని కొట్టేస్తూ స్పీకర్ తీర్పును వెలువరించారు. పార్టీ మారారనడానికి సరైన ఆధారాలు లేవని సభాపతి పేర్కొన్నారు. మొత్తం 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఏడుగురు ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ తీర్పును వెలువరించారు. సంజయ్‌కుమార్‌తో కలిపి ఇప్పటివరకు 8 మంది ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లు కొట్టివేశారు.

### నేను బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేనే

తనపై బీఆర్ఎస్? నాయకులు దాఖలు చేసిన అనర్హత పిటిషన్?పై స్పీకర్ ఇవాళ తీర్పు వెలువరించిన సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్? కుమార్ స్పందించారు. తాను బీఆర్ఎస్? పార్టీకి చెందిన ఎమ్మెల్యేనని ఆయన స్పష్టం చేశారు. తన జీతం నుంచి నెలకు రూ.5వేలు ఆ పార్టీకి కట్ అవుతున్నట్లుగా తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే అని అఫిడవిట్ ఇచ్చానని సంజయ్? తెలిపారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ బిల్లులు పెట్టి, విప్ జారీ చేస్తే మద్దతు ఇస్తానని స్పష్టం చేశారు. జగిత్యాల అభివృద్ధి కోసం సీఎం, కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నానని వివరించారు. జగిత్యాలకు నిధుల కోసమే సీఎం రేవంత్‌రెడ్డిని కలిశానని తెలిపారు. సీఎం కలిసి కండువా కప్పగానే తన ఆస్పత్రిపై బీఆర్ఎస్ శ్రేణులు దాడి చేశాయన్నారు. వివరణ చెప్పుకునేందుకు బీఆర్ఎస్ నాయకత్వం తనకు చిన్న అవకాశం కూడా ఇవ్వలేదన్నారు.

### ఏకపక్ష నిర్ణయాన్ని ప్రజలు గమనిస్తున్నారు

స్పీకర్ నిర్ణయంపై బీఆర్ఎస్? నేత, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి స్పందించారు. ఆయన న్యాయబద్ధంగా పనిచేయట్లేదని ఆరోపించారు. బహిరంగంగా పార్టీ మారినట్లు అర్థమవుతున్నప్పటికీ చర్య తీసుకోకపోవడం దురదృష్టకరమని జగదీష్?రెడ్డి అన్నారు. స్పీకర్ ఏకపక్ష నిర్ణయం ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ చర్యల పట్ల ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని జగదీష్ రెడ్డి జోస్యం చెప్పారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నది కనబడతలేదా? అని ప్రశ్నించారు. వారు బహిరంగంగా సభలకు, కాంగ్రెస్ కార్యక్రమాలకు హాజరువుతున్నారని జగదీష్?రెడ్డి ఆరోపించారు. స్పీకర్ ఆత్మసాక్షిగా, చట్ట పరంగా నిర్ణయం తీసుకోలేక పోతున్నారని విమర్శించారు. స్పీకర్ పిటిషన్?ను డిస్మిస్ చేయడం చట్టవిరుద్ధమేనన్నారు. స్పీకర్ వదిలినా కోర్టుల్లో శిక్ష తప్పదని, వాళ్లను డిస్మిస్ చేయడం ఖాయమన్నారు.



## యువ లాయర్ హత్యలో ట్విస్ట్...

**-ఆస్థి కోసం సొంత అన్ననే చంపించాడు**

**టి మీడియా, ఫిబ్రవరి 4 , హైదరాబాద్:** సిటీ శివార్లలో జరిగిన యువ మహిళా లాయర్ హత్య కేసులో బిగ్ ట్విస్ట్. 34 ఏళ్ల లాయర్ స్వప్న హత్యపై విచారణ మొదలుపెట్టిన పోలీసులు.. షాకింగ్ విషయాలు బయటపడ్డాయి. ఇది సుపారీ హత్య అని.. డబ్బులు ఇచ్చి కిరాయి హంతకులతో హత్య చేయించినట్లు వెల్లడైంది. ఇంతకీ లాయర్ స్వప్నను చంపించింది ఎవరో తెలుసా.. సొంత అన్న.. అవును.. మీరు విన్నది నిజమే.. సొంత అన్నయ్యనే.. చెల్లెలు అయిన లాయర్ స్వప్నను చంపించాడు.. కారణం ఏంటీ.. ఎందుకు ఇలా చేశాడు అనే పూర్తి వివరాలు తెలుసుకుందాం...లాయర్ స్వప్నను తన సొంత అన్ననే చంపించాడని అంటున్నారు గ్రామస్థులు. ఆస్థి కోసం తనను ఇబ్బంది పెడుతుందని నెపంతో సుపారీ గ్యాంగ్ తో చంపించాడని అంటున్నారు గ్రామస్థులు. ఉదయం తన చెల్లెలు పొలానికి వెళ్లిన సమయంలో సుపారీ గ్యాంగ్ ముసుగులు ధరించి కారులో వచ్చారని.. స్వప్నను కత్తితో పొడిచి పారిపోయినట్లు తెలిపారు గ్రామస్థులు. స్వప్నకు తన అన్నకు మూడేళ్ళ నుంచి ఆస్థి విషయంలో గొడవలు ఉన్నాయని.. గతంలో రెండుసార్లు స్వప్నను యాక్సిడెంట్ చేసి చంపాలని చూశాడని తెలిపింది స్వప్న తల్లి వెంకటమ్మ. స్వప్న రెండుసార్లు యాక్సిడెంట్ నుంచి ప్రాణాలతో బయటపడిందని తెలిపింది. ఇవాళ ఉదయం సర్వే పని మీద స్వప్నతో కలిసి పొలం దగ్గరికి వెళ్లానని.. పొలం నుండి తిరిగి వస్తున్న సమయంలో దుండగులు వచ్చి చూస్తుండగానే.. స్వప్నను కర్రలతో కొట్టి కిందపడేసి.. కత్తితో పొడిచి చంపేశారని తెలిపింది. స్వప్నను హత్య చేయించింది తన అన్ననే అని.. అతనిని క్షమించొద్దని.. అరెస్ట్ చేసి కఠిన శిక్ష విధించాలని కోరుతోంది స్వప్న తల్లి. పోలీసుల నిర్లక్ష్యమే స్వప్న హత్యకు కారణమని అంటున్నారు లాయర్లు. స్వప్న గతంలో రెండుసార్లు తన అన్నపై పోలీసులకు ఫిర్యాదు చేసిందని..కేసు నమోదు చేసిన పోలీసులు ఆ తర్వాత పట్టించుకోలేదని అంటున్నారు లాయర్లు. స్వప్న కంప్లైంట్ ఇచ్చిన సమయంలోనే తన అన్నపై యాక్షన్ తీసుకొని ఉంటే ఇవాళ స్వప్న హత్యకు గురయ్యేది కాదని అంటున్నారు. పోలీసుల తీరును వ్యతిరేకిస్తూ మొయినాబాద్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు లాయర్లు. స్వప్నకు హత్యకు కారణమైన తన అన్నను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.